అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

బుధవారం 14 డిసెంబర్ 2022 పేజీలు : 04

స్కిల్ క్యాలెండర్ విడుదల చేయండి

- నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రచారం కల్పించండి
- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

కార్యక్రమంలోమాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే స్కిల్ డెవలప్‌మెంట్‌కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ స్కిల్ క్యాలెండర్ విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగ లక్ష్మి అధికారులను ఆదేశించారు. స్కిల్ క్యాలెండర్‌ను గ్రామ, వార్డు సచివాలయాలు, కళాశాలలు, పరిశ్రమల వద్ద పోస్టర్ల రూపంలో ప్రచారం చేసి జిల్లాలోని మారుమూల ప్రజలు కూడా చేరువకావాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాల గురించి లక్షిదారులకు, ఉద్యోగ కల్పన చేసే పరిశ్రమలకు తెలిసినప్పుడే ఎక్కువ మందికి శిక్షణ ఇవ్వడం, అంతే స్థాయిలో ఉద్యోగ కల్పన చేయడం సాధ్యమవుతుందన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి జిల్లా స్కిల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 8 నియోజకవర్గాల్లో నిర్వహిస్తోన్న స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, జిల్లా స్కిల్‌డెవలప్‌మెంట్‌ప్రణాళిక 2022-23 లపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు పూర్తయిన తర్వాత లబ్ధి దారులుసొంతంగా అప్‌స్కిల్లింగ్ చేసుకునే అవకాశాలపై అవగాహన కల్పించాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు, హెచ్ఐవి బాధితులకు పరిశ్రమల సహకారంతో ప్రత్యేక శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి నేరుగా ఉద్యోగాలు అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ఏపిడి ఈశ్వరయ్య, జిల్లా స్కిల్‌డెవలప్‌మెంట్ అధికారి ఆనంద్‌రాజ్ కుమార్, బిసి కార్పోరేషన్ ఈడి నాగముని, మెప్మా పిడి విజయ లక్ష్మి, జిల్లా పరిశ్రమల కేంద్రం ఏడి రాజశేఖర్‌రెడ్డి, మహాత్మాగాంధీ నేషనల్ ఫెలో శ్రీనివాస్, ఎన్ఏసి ఏడి గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కావడమే నా లక్ష్యం

- 2024లో పోటీ చేస్తా..ఆశీర్వదించండి
- ఏపి ఆగ్రోస్‌చైర్మన్ నవీన్

విద్యార్థులకు దుస్తులు అందించిన నవీన్

హిందూపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

32 ఏళ్లుగా హిందూపురం రాజకీయాల్లో కొనసాగుతున్నానని స్వల్ప తేడాతో గత ఎన్నికల్లో విజయం చేజారినప్పటికి హిందూపురం ఎమ్మెల్యేగా కావడమే తన లక్ష్యమని ఏపి ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ ప్రకటించారు. స్థానిక ఎస్‌డిజిఎస్ కళాశాలలో జగనన్న పుట్టినరోజు సంబరాల కార్య క్రమం ఏర్పాటు చేశారు. నవీన్ ఆధ్వర్యంలో 11 రోజులు సంబరాలు నిర్వహించనుండగా నియోజకవర్గంలోని అన్ని విద్యాసంస్థల్లో దాదాపు 12 వేల మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా దుస్తులు అందించే కార్య క్రమాన్ని సోమవార ం ప్రారంభించిన విషయం తెలిసిందే, ఈ సందర్భంగా ఎస్‌డిజిఎస్ కళాశాలలో కార్యదర్శి బైసాని రాంప్రసాద్ సమక్షంలో మంగళవారం జగన్ బర్త్‌డే కేక్‌ను నవీన్ కట్‌చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అధికారం వుంటే ప్రజలకు మరింత సేవ చేయవచ్చని, హిందూపురంను ఆదర్శవంతంగా తీర్చిదిద్దవచ్చన్న ఆశయం వుందన్నారు. ఈ కళాశాలలో తన తండ్రికి, తనకు వున్న అనుబంధాన్ని విద్యార్థులకు వివరిస్తూ అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని రీతిలో జగన్ అభివృద్ధి చేస్తున్నారని మరో 30ఏళ్లపాటు సిఎంగా జగన్‌ను ఆదరించాల్సిన బాధ్యత అందరిపై వుందన్నారు. విద్యార్థి దశ జీవితంలో ఎంతో కీలకమని లక్ష్యాన్ని ఏర్పరుచుకని బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం కళాశాలలోని 520 మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో కళాశాల కమిటీ ప్రతినిధి దాసా గంగాధర్, ప్రిన్సిపాల్ నాగేంద్రకుమార్, వైసిపినాయకులు ప్రశాంత్‌గౌడ్, నరసింహారెడ్డి, ఫజలూర్‌రహిమాన్, కౌన్సిలర్ షాజియా, తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

హిందూపురంలో రూ.2కే చికెన్ బిర్యానీ

- కోడిగుడ్డు, స్వీట్ కూడా.. - బాలయ్య బిర్యానికి ఎగబడిన జనం

బిర్యాని వడ్డిస్తున్న టిడిపి నాయకులు

హిందూపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

చికెన్ అంటేనే మాంసాహారులకు ఎంతో ఇష్టమన్న సంగతి చెప్పాల్సిన పనిలేదు. అలాంటిది తెలుగుదేశం పార్టీ వారు 2 రూపాయలకే చికెన్ బిర్యాని ఇస్తున్నారని తెలుసుకున్న జనం వర్షాన్ని సైతం లెక్క చేయక ఎగబడడం శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలో మంగళవారం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సారథ్యంలో మొబైల్ అన్నా క్యాంటీన్‌ను హిందూపురంలో గతంలో నెలకొల్పారు. విదేశాల్లో, స్వదేశంలో వున్న ఎన్‌టిఆర్ అభిమానులు ప్రత్యేక విరాళాలతో శకపరుషుని శతజయంతి ఎన్‌టిఆర్ పేరుతో అన్న క్యాంటీన్‌ను పట్టణంలో ఏర్పాటు చేసి ప్రతి రోజు మధ్యాహ్నం రెండు రూపాయలకే రుచికరమైన భోజనం అందిస్తున్నారు. క్యాంటీన్ ఏర్పాటు చేసి 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం బంపర్‌ఆఫర్ తరహాలో రెండు రూపాయలకే చికెన్ బిర్యానీతో పాటు కోడిగుడ్డు, స్వీట్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ముందు రోజే ప్రకటించారు. దీంతో మంగళవారం మధ్యాహ్నం ప్రజలు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బిర్యాని తినేందుకు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శాడిస్టు సిఎం పాలన...రాష్ట్రానికి ఇదేం ఖర్మ...కాలవ

మాజీ మంత్రి కాలవను సన్మానిస్తున్న తెలుగు తమ్ముళ్ళు , ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి కాలవ

డి.హిరేహాళ్ డిసెంబరు 13 ప్రభాతవార్త

శాడిస్టు, సైకో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంకు రాజదాని లేకుండా పోయిందని మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ అని రాయదుర్గం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఎద్దేవా చేశారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం జాజరకల్లు, హిర్దేహాళ్ గ్రామాల్లో మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం ఆయన తెదేపామండలకన్వీనర్ హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుకలసి నిర్వహించారు. తెదేపాజాతీయ అధ్యక్షులు చంద్ర బాబు నాయుడు సూచనల మేరకు కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. దశ, దిశ లేని ఈ పిచ్చితుగ్లక్ పాలనలో కక్ష సాదింపు చర్యలు తప్పా రాష్ట్రాభివృద్ధి సూన్యమని పరిశ్రమలు రాక నిరుద్యోగుల వ్యథలు వర్ణనాతీమని మన రాష్ట్రానికి రావాల్సిన పరిశ్రమలు రాకుండా పోయాయని ఇది మన రాష్ట్రానికి పట్టిన ఖర్మని కాలవ ప్రభుత్వ పాలనపై విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన పేదలకు 5 లక్షల ఇళ్ళు నిర్మిస్తామని మూడన్నరేళ్ళు దాటినా 5 పక్కాఇళ్ళు కూడా నిర్మించడంలో విఫలమైన ఈ ప్రభుత్వ అన్ని సామాజికవర్గాల ప్రజలను వంచించిదని ఇదే మన రాష్ట్రంకు మనకు పట్టిన ఖర్మని ఆయన సిఎం జగన్‌పాలనగురించి ప్రజలకు వివరించారు. పాదయాత్ర సమయంలో ఎన్నికల ప్రచారంలో కడప స్టీల్‌ప్లాంట్, పోలవరం, ప్రతి ఏటా జనవరి మాసంలో విడదల చేస్తానన్న జాబ్ క్యాలెండర్, మద్యపాన నిషేదం లాంటి హామీలు విస్మరించిన సిఎం అన్ని వర్గాల వారి బతుకులను కష్టాల్లోకి నెట్టిన ఖర్మ మనరాష్ట్ర ప్రజలదని కాలవ చెప్పారు. నేడు సామాన్య ప్రజలు కొనలేని విదంగా నిత్యావసారల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని ప్రభుత్వ చౌకదుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సరుకులు అందవాయే ఇదే మన ఖర్మని ఆయన ప్రభుత్వ వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్రాంతి కానుక లేదు, రంజాన్‌తోఫా పోయే, సన్న బయ్యం అన్నారు ఎక్కడ కందిపప్పు, వంట నూనె, చింతపండు లాంటి నిత్యావసర వస్తువులు పంపిణీ ఆగిపోయే అన్నారు. ఇసుక లేక నిర్మాణ కార్మికుల వ్యథలు చెప్పనలివి కాదు అధికార పార్టీ నాయకుల అవినీతి, అక్రమాలు చేయడంలో ఘనులని ఇదే మనం మన రాష్ట్రం చేసుకున్న ఖర్మ ఇలాంటి చేతకాని దద్దమ్మ ప్రభుత్వం మనకు అవసరమా అని కాలవ తెలిపారు. చత్తపన్ను, వ్యవసాయ మోటర్లకు, చివరికి ఇంటి కొళాయిలకు మీటర్లు బిగించడం ఈ సైకోల ప్రభుత్వ పాలనలో అన్ని బాదుడే బాదుడని ఈ ప్రభుత్వ పాలనలో సామాన్యులు జీవించడం తలకు మించిన భారంగా మారిందని ఇలాంటి ప్రజా వ్యతిరేక పాలన సాగించే ప్రభుత్వంకు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పి ఈ శాడిస్టు సిఎంను ఇంటికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మొండి మల్లికార్జున, గంగాధర, మాజీ ఎంపీపీ నాగవళ్ళి పుష్పావతి, తెదేపా నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీరాములు, మాకాశి వెంటేశులు, షణ్ముఖ, తిప్పేస్వామి, మంజునాథ, కనిగిరి వన్నూరుస్వామి, నల్లయ్య, గంగిరెడ్డి, తిమ్మారెడ్డి, బీమరెడ్డి, రాజు, వెంకటస్వామి, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయం - ఎమ్మెల్యే

గడపగడపకు మన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే తమ వైసిపి ప్రభుత్వం ధ్యేయంగా పని చేస్తున్నదని, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని పెద్దకమ్మవారిపల్లి, దొమ్మిరిండ్లు గ్రామాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి పొందుతూన్నరన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. దొమ్మిరిండ్లకు రహదారి అధ్వాన్నంగా ఉందని, వర్షాకాలంలో చాలా ఇబ్బందులు పడుతున్నట్లు ఆ కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, రహదారి మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, కమీషనర్ వెంకటరామిరెడ్డి, వైస్ ఛైర్మన్‌లు తిప్పన్న, శ్రీలక్ష్మినారాయణ రెడ్డి, సందీప్ నాయుడు, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

జగనన్న శాశ్వత భూహక్కు పథకం సమర్థవంతంగా రీసర్వేచేయాలి

- రీసర్వేలో రెవెన్యూ అధికారులు బాధ్యతే కీలకం - సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

సమావేశానికి హాజరైన ఎంపిడిఓలు, తహశీల్దార్‌లు, ఈఓఆర్‌డిలు, డిటిలు సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

కదిరి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :

జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్షణ పథకం సమర్థవతంగా రీసర్వే నిర్వహించాలని సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంలో మంగళవారం కదిరి పట్టణంలోని షాదీమహల్‌లో భూరక్షణ పథకం 2020 పై తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు రీసర్వే డిప్యూటి తహశీల్దార్, మండల సర్వే ్వరయర్లు, ఈఓఆర్‌డీ, విఆర్‌ఓలు తదితర శాఖలకు చెందిన అధికారులతో కలెక్టర్ వర్కషాపు నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ చేతన్‌గార్గ్, పెనుగొండ సబ్‌కలెక్టర్ కార్తీక్, ఇన్‌చార్జ్ డిఆర్‌ఓ భాగ్యలక్షి ్మ, ల్యాండ్ సర్వే రికార్డు ఏడి రామక్రిష్ణలు ఈ వర్క్‌షాపు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ శాశ్వత భూహక్కు, భూరక్షణ రీసర్వేపై అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఈ రీసర్వేను ఈ నెల 15వ తేదీ నాటికి శిక్షణా తరగతులు పూర్తి చేయాలని ఆదేశాలు రావడంతో నేడు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఇక్కడ శిక్షణ పొందినవారు క్షేత్ర స్థాయిలో కూడా ఇలాంటి వర ్కషాపులను నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఆర్డీఓ, తహశీల్దార్ 100కు వంద శాతం వర్కషాపులో తెలియచేసే ప్రతి అంశాన్ని కూలంకుషంగా ఆకలింపు చేసుకోవాలన్నారు. రాబోవు రెండు మూడు రోజుల్లో డివిజన్, మండల స్థాయిలో అందరి అధికారులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. సత్యసాయి జిల్లాలో ఎక్కడైనా పొరపాట్లు జరిగితే భూహక్కు పత్రాలు ఇవ్వడంలో లోపభూయిష్టంగా వ్యవహరిస్తే అధికారులు సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీ నాటికి మొదటి విడతలో 2వేల గ్రామాల్లో భూషక్కు పత్రాలు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వెల్లడించారని ఆ లక్ష్యాన్ని చేరుకోకపోవడం వల్ల కొంత మంది ఉన్నతాధికారులను బదిలీ చేయడం జరిగిందన్నారు. అధికారులు రీసర్వే భూహక్కు పత్రాల పంపిణీపై దృష్టి సారించి సమర్థవంతంగా ఎలాంటి వివాదాలకు అస్కారం ఇవ్వకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ తిప్పయ్యనాయక్, కదిరి ఆర్డీఓ రాఘవేంద్ర, కదిరి తహశీల్దార్ నటరాజరావు తదితరులు పాల్గొన్నారు.

మాట ఇచ్చాం..అభివృద్ధి చేస్తున్నాం..

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించండి - గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల

ఎమ్మెల్యేను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం.మైనార్టీ సోదరులు ఎమ్మెల్యేను ఆప్యాయంగా పలుకరిస్తున్న దృశ్యం

గోరంట్ల, డిసెంబర్ 13 ప్రభాతవార్త

పాదయాత్రలో మాట ఇచ్చాం..అభివృద్ధి గతంలో ఎన్నడూ లేనివిధంగా చేస్తున్నామని ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని తహశీల్దార్ కార్యాలయం రోడ్డు నుండి మార్కెట్‌యార్డు వీధి, అరుణ్‌ప్రకాష్‌రెడ్డి ఇంటి వరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళుతూ ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామి తూచా తప్పకుండా అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ సమస్యలు ఏవైనా వుంటే పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. అర్హులైన వారందరికి పథకాలు అందచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా మోటర్ల సుధాకర్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి వెంకటరెడ్డి, శంకర్‌రెడ్డిలు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి ప్రమీలమూర్తి, సర్పంచు సరోజానాగేనాయక్, ఉపసర్పంచు రాజారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, జిల్లా సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, ఎంపిడిఓ రఘునాథగుప్తా, డిప్యూటి తహశీల్దార్ రెడ్డిశేఖర్, ఎపిఎం నారాయణ, జెడ్‌పి కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ బాష, వైస్ ఎంపిపి నాగభూషణంరెడ్డి, ఎఒ మహబూబ్‌బాష, మండల అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, సర ్పంచులు రామాంజినేయులు, వాసుదేవనాయక్, నర్సిరెడ్డి, వినోద్‌కుమార్, ప్రభావతి, ఆది, వెంకటరమణ, అశ్వర్థరెడ్డి, ప్రభాకర్‌స్వామి, ఉపసర్పంచు శ్రీనివాసులు, రంగారెడ్డి, చిట్టా తులసికుమార్, ఇదయతుల్లా, అతావుల్లా, గంగాధర్, నరసింహారెడ్డి, ప్రేమకుమార్, మిక్చర్ కృష్ణారెడ్డి, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగన్‌పాలనలో అందరూ సంతోషంగా ఉన్నారు

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

గతంలో ఏ ప్రభుత ం అమలు చేయని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అందరూ సంతోషంగా ఉన్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దెల సచివాలయం-2 పరిధిలోని చిన్నపేట గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మండల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులు ముందుగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ గత 36 నెలల్లో ప్రభుత్వం నుంచి కలిగిన లబ్దిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేయడం ఖాయం

- మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి

ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త

రాబోయే 2024ఎన్నికల్లో టిడిపి అధికారంలోకివచ్చి జెండా ఎగరవేయడం ఖాయమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరం పంచాయతీ పరిధిలోని కోవెలగుట్టపల్లి, రాయలవారిపల్లి, ఎనుము లపల్లి గ్రామాల్లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పల్లె పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలపై మోపుతున్న భారాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మిగతా 4 లో

విద్య, వైద్యానికి సీఎం జగన్ అత్యధిక ప్రాధాన్యత

- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత

లబ్దిదారులతో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 13 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.44 లక్షలు విలువైన చెక్కులను మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా తన నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మిగతా 4 లో

విభిన్న రంగాల్లో రాణించాలి...రాళ్ళ

రాలీ నిర్వహిస్తున్న దివ్యాంగులు

దివ్యాంగులకు ఆర్థిక సాహాయం అందిస్తున్న రాళ్ళ తిమ్మారెడ్డి

డి.హిరేహాళ్ డిసెంబరు 13 ప్రభాతవార్త : విభిన్న ప్రతిభవంతులు ప్రతిభ కనపరస్తూ వివిధ రంగాల్లో రాణించి సమాజంలో అందరికి ఆదర్శంగా నిలువాలని వైకాపా నాయకులు రాళ్ళ తిమ్మారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో నిగవిశిద్దేశ్వర మండల సమైక్యా కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభవంతుల దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వికలాంగులు ముందుగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశం ఏర్పాటుచేశారు. ఈ నేపథ్యంలో ఆయన దివ్యాంగుల సంఘంకు రూ.10116లు విరాళం ఇచ్చారు. దివ్యాంగులు ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలు రచించుకుని అన్ని రంగాలందు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆభాంక్షించారు. విభిన్న ప్రతిభవంతుల సంఘాలను స్వశక్తితో బలోపేతం చేసుకోవాలని అన్ని సంఘాల వారు ఐకమత్యంతో సమస్యల పరిష్కారంకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఆర్.టి. మస్తానయ్య, వెలుగు సిసి శ్రీనివాస్, మండల సమాఖ్య సంఘం సభ్యులు శివయ్య, రాజు, వన్నూరుస్వామి, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి తయారు చేద్దాం ప్రణాళిక

అభివృద్ధి పనులపై శిక్షణ కార్యక్రమం

డి.హిరేహాళ్ డిసెంబరు 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని 16 పంచాయతీల పరిధిలోని 11 సెక్రెటేరియట్ల పరిధిలో గ్రామాల అభివృద్ధిపై సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల ఉద్యోయిగులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు శిక్షణా కార్యక్రమం జరిగింది. మంగళవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిత్ కార్యాలయంలో ఎంపీపీ ఎం.పవిత్ర, జెడ్పీటీసీ హసీనాబానుల ఆధ్వర్యంలో ఎంపీడీఓ భాస్కర్‌బాబు మొదటిరో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో 2023 సంవత్సరంకు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయడం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామస్థాయిలో ప్రణాళికలు, ప్రజా ప్రణాళిక ఉద్యమం, 2022లో లక్ష్యాలు, ఆయా శాఖల ఉద్యోయిగుల పాత్ర, జిపిడిపి ప్రణాళిక తయారీ, దశల వారిగా సమాచార సేకరణ, ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు, తుది ప్రణాళిక ఆమోదం, ఆన్‌లైన్ లో నమోదు చేయడం, గ్రామాల్లో పేదరికం తగ్గింపు ప్రణాళిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాల థీమ్‌లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు లాంటి అంశాలపై ఈ శిక్షణ సాగింది. ఇందులో ఎంపీపీ సలహాదారులు వన్నూరుస్వామి, ఈఓపీఆర్‌డీ బలరాంరావు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచులు, ఎంపిటిసిలకు శిక్షణ తరగతులు

శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండలకేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో 13, 14 రెండురోజులు శిక్షణ తరగతులు నిర్వహిం చారు. ఈ సమావేశానికి ఎంపిపి పెద్దన్న అధ్యక్షతన మంగళవారం రోజు 2023-24 సంవత్సరానికి సంబంధించి అభివృద్ధి ప్రణాళికలను సర్పంచులకు, ఎంపిటిసిలకు ఎంపిడిఓ యాదవేంద్ర వివరిస్తూ మీ గ్రామ సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు, ఆ గ్రామానికి చెందిన అభివృద్ధిపనులను ఎస్టిమెట్ కాపీని తయారుచేసి మండల అధికారికి అందజేయాలని ఈ శిక్షణ తరగతులను గ్రామంలో ఉండే జగన్ అందించే సంక్షేమ పథకాలు అందుతూన్నయో లేదా అని గ్రామంలోని ప్రజలందరితో తెలుసుకుని వివరాలనుతెలుసుకుని అందజేయాలని , రైతులకు సంబంధించి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ లాంటి, జీరో వడ్డీ లాంటివి రానివారు వారి ఆధారాలు సేకరించి మళ్లీ పునారావృతం చేస్తామని వ్యవసాయ అధికారి తెలిపారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అంగన్‌వాడీ సెంటర్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు సరిగా పనిచేయడం లేదని గ్రామంలోని సర్పంచులు ఎంపిపికి ఫిర్యాదు చేయవచ్చని అందరి సమక్షంలో తెలిపారు. వెలుగు సంఘాలలో పనిచేసే సభ్యులకు జగన్ చేతోడు, ఆసరా లాంటివి, అమ్మఒడి లాంటి పథకాలు కూడా అందరికీ అందించాలని ఎంపిపి పెద్దన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ, మండల అధికారులు సర్పంచులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

లీజుకు ఆర్‌టిసి డిపో గ్యారేజ్ వద్ద ఖాళీ స్థలం

- నేడు ప్రీ బిడ్ మీటింగ్‌లో సందేహాల నివారణ

కళ్యాణదుర్గం-ప్రభాతవార్త : స్థానిక అర్‌టిసి డిపో వద్ద పావగడ రోడ్డులో ఉన్న అర్‌టిసి 2.47 ఎకరాల భూమిని 900 చదరపు అడుగులుగా విభజించి మధ్యలో 40 అడుగుల రోడ్డు మార్జిన్ ఉంచి ఖాళీ స్థలాను 15 సంవత్సరాల లీజుకు వచ్చేందుకు అర్‌టిసి యాజమాన్యం నిర్ణయించిందని డిపో మేనేజర్ రామచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. అసక్తిగల వ్యాపారులు, అవసరమున్నవారు ఈనెల 14వ తేదిన డిపో కార్యాలయంలో ఉదయం 10-30 గంటలకు ప్రీ బిడ్ మీటింగ్ ఏర్పాటు చేశామని, అసక్తిగలవారు హాజరైసందేహాలు నివృత్తి చేసుకుని ఖాళీ స్థలం లీజుకు తీసుకోవడంలో సహకరించాలని అయన అభ్యర్థించారు.

మనీతో సంబంధం లేకుండా మనస్సుతో రక్తదానం చేయండి

- హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ సుబ్బారావు

ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రాయదుర్గం డిసెంబర్ 13 ప్రభాతవార్త : ఛేంజ్ పర్ సొసైటి టిం ఆధ్వర్యంలో మంగళవారం రాయదుర్గం రాయల్ కాలేజ్ లో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. 50 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్ సుబ్బారెడ్డి మాట్లాడారు. మీ వల్ల అయ్యే సాయం చేయడంలో తప్పులేదు. నీకు తెలిసిన వారిలో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తం అందించగలితే చాలు. మనీతో సంబంధం లేకుండా మనస్సు చేసేగొప్ప సాయంతో రక్తదానం చేయాలన్నారు. నా వరకు ఆపద వస్తే చూసుకుంటాను, అనుకునేవాళ్ళు చాలా మంది ఉంటారు. కానీ ఆ ఆపద వచ్చినప్పుడు ఈ సాయంలో మీ లోనే భగవంతుడు కనిపిస్తాడని రక్తదాతలను కొనియాడారు. హెచ్‌డిఎఫ్‌సి సిబ్బంది కళాశాల ప్రిన్సిపాల్‌ను ఘనంగా సన్మానించి ఛేంజ్ ఫర్ సొసైటి టీం పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛేంజ్ ఫర్ సొసైటి టిం సభ్యులు గలగల మంజునాథ్, పూలకుంట దివాకర్, మంజునాథ్, మురళీ, సాయి, మహిళా సభ్యులు అనుషా, తీతేశ్వరి, భారతి, గాయత్రి ఆఫ్రీన్, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని వేగవంతం చెయ్యండి

- ఉమా మహేశ్వరనాయుడు

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉమా మహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త : తెలుగు దేశం పార్టీ ప్రత్యేకంగా రూపొందించిన ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి, కార్యక్రమాన్ని వేగవంతం చేసి ప్రజల అభిప్రాయాల మేరకు, సమగ్రంగా సర్వే నివేదికలు రూపొందించాలని అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు కా ్యంపు కార్యాలయంలో 13న మంగళవారం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్న విధానాన్ని జనం దగ్గరికి వెళ్లి చేపడుతున్న సర్వే పద్ధతులను, ప్రజలు వ్యక్తం నిర్దిష్ట అభిప్రాయాలను, వారు అందిస్తున్న సలహాలను పార్టీ నాయకులతో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కార్యకర్తలను బలోపేతం చేసి, ఓటర్లకు నమ్మకం కలిగించే విధంగా పార్టీ నాయకులు వ్యవహరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ నిర్దేశించిన సర్వే లక్ష్యాలను తొందరగా, సమగ్రంగా పూర్తిచెయ్యాలని ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు తెలిజేశారు.

ప్రవాస యోజన కార్యక్రమం

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

శెట్టూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈ నెల 11, 12, 13 తేదీల్లో ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా మంగళవారం శెట్టూరు మండలం క్ష్మంపల్లి గ్రామంలో బిజెపి ప్రవాస యోజన మండల కన్వీనర్ అశ్వర్థనారాయణ, లక్ష్మంపల్లి గ్రామంలో పర్యటించారు. అందులో భాగంగా ఆ గ్రామంలో నిర్మిస్తున్న కొల్లపురమ్మ నూతన దేవాలయాన్ని సందర్శించి ఈ గుడి ప్రారంభోత్సవానికి హోమం కార్యక్రమానికి అయ్యే ఖర్చును తానే భరిస్తానని గుడి నిర్వహకులకు హామీ ఇవ్వడం జరిగింది. గుడి నిర్వహకులు సంతోషాన్ని వ్యక్తం చేసి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మల్లారెడ్డి, మండల అధ్యక్షులు వెంకటరమణ స్వామి, ఇంటులెక్చువల్ సెల్ జిల్లా కో-కన్వీనర్ ఈశ్వర్; ఈరన్న, రామలింగప్ప, నాగరాజు, మరిస్వామి, శివన్న, చిక్కన్న, దేవాలయం నిర్వహఖులు సిద్దప్ప, మరిస్వామి, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశమిస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది

-చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి-ప్రజాసంక్షేమం

-రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి

"ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" నిర్వహిస్తున్న రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి

కళ్యాణదుర్గం-ప్రభాతవార్త : ఒక్కసారి అవకాశమిస్తే రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన అసమర్థపాలనతో సర్వనాశనం చేసారని, రాష్ట్రంలో అభివృద్ధి ఊసే కానరాదని, నవరత్నాల పథకాలు కూడా అందరికీ అందడం లేదని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న దుష్టపరిపాలనకు రానున్న ఎన్నికల్లో మరో అవకాశం ఇవ్వకుండా తరిమికొట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి పేర్కొన్నారు. మంగళవారం కంబదూరు మండల పరిధిలోని మేళకుంట గ్రామంలో మండల కన్వీనర్ శివన్న అధ్వర్యంలో " ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌చౌదరి ప్రజలను ఇంటింటికీ వెళ్లి కలుసుకుంటూ తెలుగుదేశం ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనల పోలికలతో పనితీరు వివరిస్తూ ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే తప్ప రాష్ట్రం అభివృద్ధి చెందదని, కనుక ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వ పాలనే మెరుగ్గా ఉండేదని, రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకే మద్దతు ఇస్తామని భరోసా ఇవ్వడం విశేషం. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి మోరేపల్లి మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్, అనంత పార్లమెంటు ఉపాధ్యక్షులు వై.పి రమేష్; లీడ్‌క్యాప్ మాజీ డైరెక్టర్ అవుల తిప్పేస్వామి, మాజీ సర్పంచు శ్రీరాములు,గొర్లు గోవిందరాజులు, ఓబగానిపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

వన్నూరుస్వామికి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

ప్రత్యేక చదివింపులు నిర్వహిస్తున్న దృశ్యం

భక్తులు మొక్కులు తీర్చుకుంటున్న దృశ్యం

బొమ్మనహాళ్, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని దర్గాహొన్నూరు గ్రామంలో వెలిసిన ఒన్నూరుస్వామి దర్గానందు మంగళవారం ఉరుసు మహోత్సవ కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు కందూరు వండి అన్నదానం స్వామివారికి చెక్కెర, బెల్లం తూకాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారని దర్గా ముతవల్లిలు కమాల్‌బాషా, రహంతుల్లా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామివారికి భక్తులు ఆనవాయితీగా బెల్లం, చెక్కెరతోపాటు ముడుపులు చెల్లించి స్వామి కృపకు పాత్రులు అవుతున్నారని వారు తెలిపారు. ఉరుసు మహోత్సవానికి కర్ణాటక, ఆంధ్ర, మహారాష్ట్ర నుంచి భక్తులు భారీగా తరలి వస్తున్నారని, అందుకు పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారన్నారు. భక్తుల అవసరాల నిమిత్తం దర్గా పరిసరాల్లో తినుబండార దుకాణాలు, గృహ వస్తువులు, ఆట స్థలాలు భారీగా వెలిశాయని, భక్తులకు మంచి నీరు సైతం అందుబాటులో ఉంచామనిగ్రామ సర్పంచు శకుంతలమ్మ, వైస్ ఎంపిపి నాగరత్నమ్మ, ఎంపిటిసి శ్రీదేవి, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ వన్నల్లి రామాంజినేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నాయుడు, విఆర్ఓ రాముడు,కో ఆప్షన్ మెంబర్ మహబూబ్ బాష, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాహనాల వేలంలో రూ.17 లక్షల ఆదాయం

హిందూపురం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త : హిందూపురం సెబ్ పోలీసుస్టేషన్, అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన వాహనాల వేలంలో ప్రభుత్వానికి 17,44,512 రూపాయల ఆదాయం చేకూరినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో ఆప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్‌లో 22 వాహనాలకు 5,91,770 రూపాయలు, సెబ్ పోలీసుస్టేషన్‌లో 59 వాహనాలకు 11,52,742 రూపాయల ఆదాయం వచ్చిందని సెబ్ సిఐ లక్ష్మీదుర్గయ్య, రూరల్ సిఐ కృష్ణారెడ్డి తెలిపారు.

చెరుకు తోటను పరిశీలించిన డిఎఓ చంద్రనాయక్

చెరుకు పంటను పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

బొమ్మనహాళ్, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండల పరిధిలోని దేవగిరి గ్రామం సమీపంలో 8 ఎకరాలు చెరుకు సాగు చేసిన చోట గాలి వానకు నేలకొరిగింది. ఆ పంటను మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. చేతికి వచ్చిన పంట నోటికి అందకుండా పోయిందంటే.. అకాల వర్షాల ప్రభావం ఉందని నష్టపోయిన రైతులను వాలెంటీర్లు, సచివాలయ ఉద్యోగులు గ్రామాల్లో పొలాలకు వెళ్లి రైతులను గుర్తించి నష్టపోయిన పంటలను నమోదు చేసి నివేదిక తయారుచేసి పూర్తివివరాలను పరిశీలించి నివేదిక అందించాలన్నారు. ఆ నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపుతామని వారు తెలిపారు. ప్రభుత్వానికి సైతం పూర్తి వివరాలను అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పిడి ఎటిఎంఎ మద్దిలేటి, మండల ఉప వ్యవసాయ అధికారి గోపాల్, సచివాలయ వ్యవసాయ అధికారి వీరాంజినేయులు, అవినాష్, ఉద్దేహాళ్ మాసీ సర్పంచు కోటేశ్వర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

కరపత్రాలు అందచేస్తున్న టిడిపి నాయకులు

చిలమత్తూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని బిసి కాలనీలో టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో ఇదేం ఖర్మ మన రా ష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఏపి ప్రభుత్వ వైఫల్యాలు, ధరల పెంపు, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ బిసి కాలనీలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

15న జరిగే డిపిఓ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

సిఐటియు కార్యాలయంలో కరపత్రాల పంపిణీ చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో మంగళవారం సిఐటియు సభ్యులు, స్వచ్ఛ భారత్ కార్మికులు ఈనెల 15న జరిగే డిపిఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ సిఐటియు అధ్యక్షులు భీమన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్‌కార్మికులకు పర్మినెంట్ చేయాలని, వారిని పంచాయితీ కార్మికులుగా గుర్తించాలని బాకీ పడ్డ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వం నేరుగా వేతనాలు ఇవ్వాలని, 11న పిఆర్‌సి ప్రకారం కనీస వేతనం 20వేలు,పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని పంచాయితీలో పెండింగ్‌లో ఉన్న పోస్టులు తక్షణమే విడుదల చేయానలి, అర్హులైన గ్రామ పంచాయితీ స్వచ్ఛభారత్ కార్మికులు జిల్లాలో ఖాళీగాఉన్న అటెండర్‌కానీ, వాచ్‌మెన్ పోస్టులు కానీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.నారాయణస్వామి, ఎరిస్వామి, వీరేష్, కుళ్ళాయిస్వామి, వన్నూరుస్వామి, సిఐటియు సభ్యులు పాతన్న, మారన్న తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధిపై సర్పంచులకు శిక్షణా తరగతులు

సలహాలు తెలియజేస్తున్న ఎంపిడిఓ

రాయదుర్గం, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండలంలోని సర్పంచులకు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో కొండయ్య అధ్యక్షతన మండల అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో కొండయ్య మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రణాళికలు ఆవశ్యకత, ప్రజా ప్రణాళిక ఉద్యమం 2022 యొక్క లక్ష్యాలు, వివిధ ఉద్యోగుల పాత్ర ప్రణాళికలు తయారీ, సమాచార సేకరణ, ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు, ప్రణాళిక ఆమోదం, అంతర్జాలంలో నమోదుచేయడం, గ్రామ పేదరిక తగ్గింపు ప్రణాళికలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల థీమ్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వంటి అంశాలపై తెలియజేసి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మారుతి, మండల ఈఓపిఆర్‌డి రఘురామరావు, టిఓటిలు కొల్లప ్ప, ప్రకాష్ ఆంజినేయులు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు. ట్రైని కలెక్టర్ సూరపాటి ప్రశాంతకుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.

రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

హిందూపురం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త : రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న మారుతి అనే వ్యక్తిని రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 4.42 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక రైల్వే పోలీసుస్టేషన్‌లో పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. రైల్వే ప్రయాణీకులే లక్ష్యంగా నిందితుడు రైలు కదులుతున్న సమయంలో చోరీలకు పాల్పడేవాడని గతంలో ఇతనిపై పలు కేసులు వున్నట్లు ధర్మవరం రైల్వే పోలీసులు తెలిపారు.

జనం మెచ్చిన నేత జగన్

సమస్యలు తెలుసుకున్న ఎంఎల్‌సి

హిందూపురం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త : జనం మెచ్చిన నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంఎల్‌సి ఇక్బాల్ తెలిపారు. మంగళవారం గడవగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మేళాపురం గ్రామంలో ఆయన పర్యటిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్ నాగమణి, మున్సిపల్, సచివాలయం సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్ - నగదు స్వాధీనం

పరిగి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

చోరీలకు పాల్పడుతున్న నిందితుడు బీచుగానిపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 47 గ్రాముల బంగారు ఆభరణాలు, 148 గ్రాముల వెండి, 60 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పరిగి ఎస్ఐ నరేంద్ర తెలిపారు. కొడికొండ - సిరా జాతీయ రహదారి సమీపంలో రెండు చోరీల కేసులో ప్రభాకర్ ముద్దాయిగా వున్నాడని నిందితుని ఆచూకి కోసం గాలిస్తుండగా సమాచారం మేరకు అతన్ని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఏపి మోడల్ స్కూల్‌లో మండల స్థాయి విజ్ఞాన వైజ్ఞానిక ప్రదర్శన

విజ్ఞాన ప్రదర్శన తిలకిస్తున్న ప్రజా ప్రతినిధులు

శెట్టూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండలంలోని ఏపి మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన మండల స్థాయి విజ్ఞాన వైజ్ఞానిక ప్రదర్శనను స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా ప్రారంభించి పిల్లల నైపుణ్యాలని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే విధంగా పిల్లలు ప్రదర్శించిన నైపుణ్యాన్ని చూసి ఈ విధంగా పిల్లలను తీర్చి దిద్దిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఉత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులు, జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు ఊరలకుమార్, వైఎస్ఆర్‌సిపి మండల మాజీ కన్వీనర్ సోమనాథ్‌రెడ్డి, వైస్ ఎంపిపి చెవుల కృష్ణప్ప, హరినాథ్‌రెడ్డి, పోస్ట్ రామకృష్ణ, ఉపాధ్యాయులు, మండలంలోని వివిధ పాఠశాలలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ అభివృద్ధిపై రెండు రోజుల శిక్షణ తరగతులు

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు శ్రీనివాసులు

బొమ్మనహాళ్, డిసెంబర్ 13 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయితీ అభివృద్ధిపై రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ శకీలా బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధితోపాటు సంక్షమ్ర పథకాలు, చెత్త సేకరణ, మురికి కాలువల మరమ్మత్తులు, దోమల నివారణ, అందరికీ ఉచిత వైద్యం, తాగునీటి సౌకర్యం, వాటిపై ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ ఇవ్వడానికి ప్రత్యేక టీం పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఇందులో ప్రజా ప్రతినిధులు, పంచాయితీ సెక్రెటరీలు సమిష్టి కృషి వల్ల పంచాయితీ అభివృద్ధి చెందాలంటే తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక శిక్షణ, సమీక్ష నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు, ఎంపిటిసి మెంబర్లు, సచివాలయ ఉద్యోగులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దారు శ్రీనివాసులు, ఈఓపిఆర్‌డి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా డిటి

హిందూపురం టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త : హిందూపురం మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా రీసర్వే డిప్యూటి తహశీల్దార్ ప్రసాద్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం ఆదేశాలు జారీ చేసినట్లు సమాచ

ఘనంగా వడ్డెర ఆత్మీయ సభ

- ఎస్టీ జాబితా సాధన.. రాజకీయ ప్రాధాన్యతపై విస్తృతచర్చ

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

ఎస్టీ జాబితా సాధన.. రాజకీయ ప్రాధాన్యతపై వడ్డెర సోదరులు విస్తృత స్థాయిలో చర్చించారు. శెట్టూరు మండలం అయ్యగార్లపల్లి గ్రామంలో మంగళవారం వడ్డెర ఆత్మీయ సభ ఘనంగా నిర్వహించారు. సమావేశంలో వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ.. వడ్డెర్లను గ్రామ స్థాయి నుంచి బలోపేతంచేస్తూ ఎస్టీ సాధన కోసం వారి హక్కుల కోసం రాజకీయ రంగంలో వడ్డెర్ల ప్రాధాన్యత గురించి పోరాడాలన్నారు. డా.అంబేద్కర్ వెనుకబడిన కులాలు అభివృద్ధి చెందాలంటే రాజ్యాధజకారంతోనే సాధ్యమవుతుందని చెప్పడం జరిగింది. కాబట్టి మన హక్కులు మన వెనుకబాటు తనం మన వృత్తులు వీటి మీద పోరాడాలంటే రాజకీయ రంగంలో ప్రవేశిస్తేనే ఇది సాధ్యమవుతుందుని తీర్మానించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా రాజకీయ పార్టీలు వడ్డెర కులాన్ని గుర్తించిన పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దలవాయి వెంకట నారాయణ, ఉపాధ్యక్షులు కళ్యాణదుర్గం నాగరాజు, ఉపాధ్యక్షులు సిమెంట్ పాలన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి, జెరిపిటి కృష్ణమూర్తి, బోర్‌వెల్ అసోషియేషన్ ప్రెసిడెంట్ దళవాయి మారెప్ప, వడ్డెర సంఘం యూత్ నాయకులు జెరిపిటి పరశురాం, దళవాయి వెంకటేష్, బాల, అంకన్న, వడ్డే గంగాధర్, వడ్డే రామాంజినేయులు, సీనియర్ వడ్డెర సంఘం నాయకులు వడ్డి హేమంత్, వడ్డే వీరాంజినేయులు, వడ్డే నాని వడ్డే పాపన్న, వడ్డే వెంకటేష్, అయ్య గార్లపల్లి వడ్డెర సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న వడ్డెర సోదరులు

చంద్రబాబు సీఎంకావాలంటే సైకో ముఖ్యమంత్రిని సాగనంపండి

- మాజీమండల అధ్యక్షులు ముంటిమడుగు కేశవరెడ్డి

గార్లదిన్నె, డిసెంబర్ 13 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని ఇల్లూరు గ్రామంలో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గం ముంటిమడుగు కేశవరెడ్డి ఆదేశాల మేరకు ఇల్లూరు గ్రామంలో చేపట్టినటువంటిర ఆప్పానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలోముఖ్య అతిథిగా మాజీ మండల అధ్యక్షులు ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి, అనంతపురం పార్లమెంట్ ఆర్గనైజర్‌సెక్రెటరీ ఇల్లూరు రామాంజినేయులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సైకో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు ఆకాశాన్ని అంటుతు న్నటువంటి నిత్యవసర సరుకులతో భవన నిర్మాణ కార్మికులకు ఇసుక కొరతతోపనులు లేక పస్తులు గడుపుతున్న ప్రభుత్వానికి మాత్రం చిత్తశుద్ధితో ఎక్కడ పనులు కల్పించలేక దుర్భరమైన జీవితాలు గడుపు తున్నారని రాష్ట్రంలో ఏ ఒక్క గ్రామీణ ప్రాంతాలలో కూడా సిసి రోడ్లు డ్రైనేజీలో అభివృద్ధి పనులు ఎక్కడ చేపట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడు అన్న విధంగా ప్రభుత్వం తీరు కనిపిస్తోందని త్వరలోనే ఈ ప్రభుత్వానికి సైకో ముఖ్యమంత్రి సాగనంపి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు, జిల్లా వడ్డెర సాధికారత అధ్యక్షులు వన్నూరు, టిఎన్‌టియుసి బాబయ్య, మాజీ ఎంపిపి నాగరాజు, ఇల్లూరు సుంక క్లస్టర్ అంజి, శీన, తెలుగు యువత మండల అధ్యక్షులు శ్రీనాథ్‌నాయుడు, సుధాకర్‌ఱెడ్డి, తిరుమలేష్, గ్రామ అధ్యక్షుడు నాగేంద్ర, రామాంజి, ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ గౌడ్, కనంపల్లి హరిప్రసాద్‌రెడ్డి, ముంటిమడుగు సర్పంచు నారపురెడ్డి, ఎంపిటిసి సురేంద్రనాథ్‌రెడ్డి, శ్రీనివాసులు, బుదేడు సంగప్ప, శీనా, పెనకచర్ల నరసింహారెడ్డి, చిదంబరప్ప, గోవిందు శీనా, తెలుగు దేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పచ్చి అబద్ధాల పార్టీ వైసీపీ

- అనంతను అభివృద్ధి చేసింది టిడిపినే.. - సర్వసభ్య సమావేశంలో అవాస్తవాలు మాట్లాడిన పెద్దిరెడ్డి - టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి సిమెంట్ పోలన్న

అనంతపురం అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

పచ్చి అబద్దాల పార్టీ వైసీపీ అని చెప్పేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వ్యవహారి శైలే నిదర్శనమని అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో అనంతను అభివృద్ధి చేసింది ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అని చెప్పటానికి తాము తీవ్రంగా ఖండిస్తున్నామని టిఎన్‌టియుసి జిల్లా అధికార ప్రతినిధి సిమెంట్ పోలన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014 నుంచి 2019 వరకు అనంతలో జరిగిన అభివృద్ధి తప్పితే ఏమైనా జరిగిందా అని ప్రశ్నించారు. నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో అప్పటి ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అనంత నగరాన్ని అభివృద్ధి బాటలో నడిపించారన్నారు. ఒకరు చేసిన అభివృద్ధిని తాము చేసినట్టుగా చెప్పుకోవడం వైసీపీకి పరిపాటి గామారిందన్నారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ బిసిలకు వైసీపీ పెద్ద పీట వేసింది అంటుండ టం హాస్యా స్పదమన్నారు. బిసిలకు ఈ ప్రభుత్వం చేసిన మేలు ఏమిటో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు గెలిపించుకుని బిసిల సత్తా ఏమిటో నిరూపి స్తామని సిమంఎట్ పోలన్న హెచ్చరించారు.

మాట్లాడుతున్న టిఎన్‌టియుసి అధికార ప్రతినిధి సిమెంట్ పోలన్న

ఏపిపిఆర్‌ఈఏ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎం.నాగేంద్రకుమార్ ఎంపిక

అనంతపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అసోషియేషన్ ఎన్నికలు విజయవాడలో నిర్వహించగా అనంతపురం జిల్లా తాడిపత్రిలో పనిచేస్తున్నటువంటి డిఈఈపిఐయు ఎం.నాగేంద్ర కుమార్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా వివి.మురళీ కృష్ణమనాయుడు మాట్లాడుతూ.. ముగ్గురు ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి, ముగ్గురు సహాయ కార్యదర్శులు, టెక్నికల్ కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, ముగ్గురు జోనల్ కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పి.సత్యనా రాయణ, సి.మనోహర్‌రెడ్డి, పోలూరి ఘటిక చలం, ముత్యాలు, ధనుంజయ్, సాయిప్రసాద్, జిఎన్.పవన్‌కుమార్, మల్లికార్జున, రఫిక్, ప్రభాకర్‌చౌదరి, పొట్లరవి, తలుపుల మురళీ తదితరులు అభినందనలు తెలియజేశారు.

నియామక పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

బాధిత కుటుంబానికి ఆర్థిక స్థాయం అందించిన విశ్వనాథ్‌రెడ్డి

అమడగూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన సాయికుమార్ గత వారం రోజుల క్రితం సెంట్రింగ్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి కాళ్లు, చేతులు విరగడంతో విషయం తెలుసుకున్న సబ్‌యుగ ఇ న్ఫ్రా ప్రైవేటు లిమిటెడ్ యువ పారిశ్రామికవేత్త దాదిమి విశ్వనాథ్‌రెడ్డి సూచనల మేరకు మంగళవారం కుటుంబసభ్యులకు తుమ్మల సర్పంచు రంగారెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ సేవేనాయకులు 20 వేల రూపాయల ఆర్థికసాయం అందచేశారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు మాట్లాడుతూ కష్టాల్లో వున్న మాకు చికిత్స కోసం ఆర్థిక సాయం అందచేసిన విశ్వనాథ్‌రెడ్డి కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

బిజెపి బలోపేతానికి కృషి చేద్దాం

అమడగూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలో బిజెపి బలోపేతానికి సమిష్టి కృషి చేద్దామని బిజెపి మహిళా మోర్చా సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు గిరిజమ్మ పేర్కొ న్నారు. మంగళవారం స్థానిక చౌడేశ్వరి కళ్యాణమండ పం ఆవరణలో బిజెపి మండల కమిటీతో పాటు శక్తి కేంద్రాలు, బూ తు కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షురాలు గిరిగజమ్మ, బిజెపి మండల ఇన్‌చార్జ్ మేకల శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర, జిల్లా కమిటీ పిలుపు మేరకు గత మూడు రోజులుగా మండలంలో ఆవాస్‌యోజన విస్తరణ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కమిటీలు, బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీలు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతూ వాటి పరిష్కారం ఈ కమిటీలు పనిచేస్తాయన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన రేషన్, పక్కా ఇళ్లు, పిఎం కిసాన్, తదితర పథకాలు అందిస్తున్నామన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మా పథకాల ద్వారా లబ్ది పొంది మేము ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారని విమర్శించారు. రైతులకు రైతు భరోసాను కేంద్ర ప్రభుత్వం ఇస్తోందన్నారు. 12500 రూపాయలు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 5500 రూపాయలతో పాటు ప్రభుత్వం ఇచేచ 12500 కలుపుకుని 18500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు సబ్సిడీతో డ్రిప్పులు, స్ప్రింక్లర్లు అందచేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు వేమనా రాయణ, వెంకటనారాయణ, లక్ష్మినారాయణ, పుర ఎషోత్తం, వెంకటలక్ష్మమ్మ, చలపతి, రమణ, నారాయణ, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

వృద్ధాశ్రమంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని గాజులపల్లి సమీపంలో వున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలో మంగళవారం కర్నాటకకు చెందిన శ్రీనాథ్, హరతి దంపతుల చిన్నారి చాణిక్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి కర్నాటక మాజీ హోంమంత్రి కెఎం కృష్ణారెడ్డి తమ్ముని కుమారుడు కెఎం సుధాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం వృద్ధులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిపిఎస్ మెంబర్ కెఆర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన అమడగూరు మండలంలో అనాథ వృద్ధుల సౌకర్యార్థం వృద్ధాశ్రమాన్ని నెలకొల్పడం ఎంతో గర్వకారణమన్నారు. భవిష్యత్తులో వృద్ధాశ్రమానికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయన్నారు. ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న చిన్నారికి వృద్ధుల తరుపున ప్రత్యేక ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్త బాబు, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూతో బాలుడు మృతి

అమడగూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రమేష్, అమరావతికి చెందిన తేజస్‌కు మార్ (4) అనే బాలుడు డెంగ్యూ జ్వరముతో సోమవారం రాత్రి మృతి చెందాడు. కుటుంబస భ్యులు తెలిపిన వివరాల మేరకు తేజజ్‌కుమార్ గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడేవా డని బిల్లూరు, అమడగూరు తదితర ప్రాంతాల్లో చికిత్సలు చేయించినా జ్వరం తగ్గకపోవడంతో బత్తలపల్లి ఆర్డీటి ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లగా అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి డెంగ్యూ వ్యాధి నిర్ధారణ అయినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న బాలుడు మృతి చెందడంతో ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగింది. బాలుని తల్లిదండ్రుల రోధనలతో మిన్నంటాయి. విషయం తెలుసుకున్న వైసిపి, తేదేపా, పాత్రికేయులు బాలునికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందచేశారు.

మృతి చెందిన తేజస్‌కుమార్

వైకాపా పార్టీని సాగనంపుదాం

దెబ్బతిన్న ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

గాండ్లపెంట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

నిత్యావసర సరుకులన్నీ విపరీతంగా పెంచేసి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్యకర్తలు సిద్దంగా ఉండాలని మండల టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఇదేం కర్మ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రెక్కమాను గ్రామంలో టిడిపి నాయకులు పర్యటించారు. టిడిపి మహిళా నాయకురాలు పర్వీన్ బాను మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వ అన్ని వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ముఖ్యంగా నిత్యావసర సరుకులన్నీ విపరీతంగా పెంచేసి సామాన్య, పేద ప్రజల నడ్డి విరుస్తోందని ఆరోపించారు. అనంతరం రెక్కమాను గ్రామంలో అద్వానంగా మారిన ప్రధాన రహదారి రోడ్డుపై నిలబడి ఇదేం కర్మ అంటూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొండయ్య, సర్పంచ్ శివప్పనాయుడు, మాజీ సర్పంచ్ ప్రసాద్, నాయకులు రమేష్, అంజినాయక్, దాదాపీర్, వెంకటాద్రి, రవి తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటు తో వ్యక్తి మృతి

బుక్కరాయసముద్రం, డిశంబర్ 13 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పోలీసుస్టేషన్ పరిధిలోని కెకెఅగ్రహారం గ్రామానికి చెందిన డీలర్ పెద్దన్న(37) అనే వ్యక్తి మంగళవారం మృతి చెందారు.స్థానికులు పోలీసులు అందిం చిన వివరాలు ఇలా ఉన్నాయి.ఓబులప్ప కుమా రుడు పెద్దన్న భార్య అలివేలమ్మ వీరికి కొడుకు, కూతురు ఉన్నారు. మంగళవారం మధ్యనం చాతిలో నొప్పిగా ఉందిని కు టుంబ సభ్యలకు తెలిపి ఒక్కసారిగ కుప్ప కూలి పడిపోవడంతో 108కి సమాచారం అందించి అతని ఆటోలో ఆసుపత్రికి తీసుకొస్తుండగా మార్గ మధ్యలో 108 వాహనం వచ్చి పరిశీలించి మృతి చెందా డని నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించారు.పెద్దన్న మృతదేహాన్ని వైసిపి మండల ఇన్‌చార్జి ఆలూరి రమణారెడ్డి,జడ్పీటీసీ నీలం భాస్కర్,వైస్‌ఎంపిపి-2 సాకే లక్ష్మినారాయణ, కాలవ నారాయణస్వామి, ఎంపిటిసి శివారెడ్డి సందర్శించి కుటుంబ సభ్యలను ఓదార్చరు.కుటుంబానికి అండగాఉంటామని భరోసాకల్పించారు.

మృతదేహాన్ని పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

సచివాలయ సిబ్బంది పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం

నల్లమాడ డిసెంబర్ 13 ప్రభాతవార్త,

గ్రామ సచివాలయాల సిబ్బంది పనితీరుపై కలెక్టర్ బసంత్‌కుమార్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో పులగంపల్లి, దొన్నికోట, నల్లమాడ-3 గ్రామ సచివాలయాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ ఆల ద్వార ప్రజలకు అందుతున్న సేవలు, రికార్డుల నమోదు, సిబ్బంది హాజరు, సచివాలయాల రాబడి తదితర విషయాలను స్వయంగా పరిశీలించడంతో పాటు సిబ్బందిని అడిగి ఆరా తీశారు. రికార్డులు నమోదు, హౌస్‌హోల్డ్ మ్యాపింగ్,ఈశ్రమ్ కార్డుల రిజిస్ట్రేషన్ తక్కువ శాతం ఉండడంపై నల్లమాడ సచివాలయ-3 సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తపరిచారు. సిబ్బంది తమ పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. పులగంపల్లిలో నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయంను వారం రోజుల్లో ప్రారంభిచేలా చర్యలు తీసుకోవాలని పీఆర్ జేఈ గుప్త, గ్రామసచివాలయ కార్యదర్శి మస్తాన్ లను కలెక్టర్ ఆదేశించారు. ఎన్ బడవాండ్లపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న వైఎ స్సా ర్ హెల్త్ క్లీనిక్, రైతేభరోసా కేంద్రం, సచివాలయ భవనాలకు కలెక్టర్ పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి జంప్‌రోప్ పోటీలకు పాత బాలాజీ విద్యార్థినులు

నల్లమాడ, డిసెంబర్ 12 ప్రభాతవార్త,

మండలంలో పాత బాలాజీ పాఠశాలలో 7మంది విద్యార్థినులు జాతీయస్థాయి జంప్‌రోప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పోలే వెంకటరెడ్డి, స్వర్ణలతలు తెలిపారు. ఫిబ్రవరిలో మహారాష్ట్రలో నిర్వహించే జాతీయ స్థాయి జంప్‌రోప్ పోటీలలో పాల్గొంటున్నట్లు వెంకటరెడ్డి తెలిపారు. నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి జంప్‌రోప్ పోటీల్లో పాఠశాల నుంచి 14 మంది విద్యార్థులు పతకాలు సాధించినట్లు వారు తెలిపారు. ఇందులో 7మంది విదార్థులు బంగారు, ముగ్గురు సిల్వర్, నలుగు క్యాంస పతకాలు సాధించారన్నారు. స్కూల్ గేమ్స్‌లో భాగంగా శనివారం నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీ ల్లో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో జాలీయస్థాయి పోటీలకు ఎంపికై నట్లు వెంకటరెడ్డి తెలిపారు. విద్యార్థినులకు శిక్షణ ఇచ్చిన పీఈటి హానీఫ్, విద్యార్థి నులకు పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

రాష్ట్రానికి ఇదేం ఖర్మరా నాయనా!

తలుపుల, డిశెంబర్ 13 ప్రభాతవార్తః

రా ష్ట్రానికి ఇదేం ఖర్మరా నాయనా అంటూ ముఖ్యమంత్రికి ఓట్లు వేసి రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుగు దేశం నాయకులు ఆరోపించారు. పార్టి పిలుపు మేరకు కదిరి టీడీపి ఇంచార్జ్ ఆదేశాల మేరకు సోమవారం టీడీపి కన్వీనర్ ముబారక్ ఆధ్వర్యంలో మేజర్ పంచాయితీలోని కుమ్మరపేట కాలనీలో ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిశీలకులు బండారు మనోహర్‌నాయుడు, ఆంజినే యులు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలతో పాటు గ్యాస్,పెట్రోల్,డీజల్ నిత్యావసర సరుకులు,బస్ చార్జీల పెరుగుదల విషయాలను ప్రజలకు వివరించారు.అంతే కాక లేని పోని నిభంధనల పేరుతో సంక్షేమ పథకాలకు కోతలు విదుస్తున్నా రన్నారు.వచ్చే ఎన్నికల్లో వైస్సార్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ రాజారెడ్డి,ప్రధాన కార్యదర్శి జయచంద్ర,కొమ్మెర శ్రీనివాసులు, రామాంజులు. పార్థసారథి,ఓబుళరెడ్డి, నారాయణరెడ్డి,సిద్దం నాయుడు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ పోష్టర్లను చూపిస్తున్న నాయకులు

కానిస్టేబుళ్ల ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

కదిరి టౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :స్థానిక ఎస్‌టిఎస్‌ఎన్ డిగ్రీ కళాశాలలో నేటి(బుధవారం) నుండి కానిస్టేబుల్ ఉద్యోగ పోటీ పరీక్షల్లో పాల్గొనే ఆశావహులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్మిత ఒక ప్రకటనలో తెలిపారు. 6400 కానిస్టేబుల్, ఎస్సై ఉదో్యగాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఈ ఉచిత శిక్షణా తరగతులను ప్రారంభిస్తున్నామన్నారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తిగల యువతీయువకులు ఇంగ్లీష్ లెక్చరర్ మహమ్మద్ అలి 9247544188 నెంబను సం ప్రదించవలెనని స్మిత తెలిపారు.

జాతీయ రగ్బీ పోటీలకు హరీష్ పాఠశాల విద్యార్థి ఎంపిక

కదిరి టౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎరుకలవాండ్లపల్లి సమీపంలోని హరీష్‌పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విశాల్‌రెడ్డి అనే విద్యార్థి జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎస్ కిరణ్ తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థిని అభినందిస్తూ ప్రశంశా ప్రతాన్ని అందచేశారు. ఎంపికైన విద్యార్థి గుజరాత్ గాంధీనగర్‌లో 21 నుండి 23 వరకూ జరిగే రగ్బీ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటిలు ఖాదర్‌వలి, ప్రసన్న కుమార్, ఉపాధ్యా యులు అభినందనలు తెలిపారు.

విద్యార్థిని సన్మానిస్తున్న కిరణ్

విద్యాభివృద్ధికి కృషి చేస్తాం.. పెమ్మక

పామిడి, డిసెంబర్ 13 ప్రభాతవార్త

విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి కృషి చేస్తామని గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీచైర్మెన్, వైసీపీ ముఖ్యనేత పెమ్మక చెన్నకేశవరెడ్డి పేర్కొన్నారు. శ్రీ సరస్వతి విద్యా మందిరం పాఠశాల అభివృద్ధిని ఆకాం క్షిస్తూ అందులో నూతన భవన నిర్మా ణానికి మంగళవారం వైసీపీ ముఖ్య నేత పెమ్మక చెన్నకేశవరెడ్డి రూ.25 వేల విరాళాన్ని అంద జేశారు. మనిషిని మనిషిగా గుర్తిస్తూ ఆపదలో ఉన్నప్పుడు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య నభ్యశి స్తూ ఉన్నత శిఖరా లకు చేరుకుని జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యనం దిం చిన గురువుల కు మంచి గుర్తింపును తీసుకురా వాలని విద్యార్థులకు సూచిం చారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని పెంపొందించుకుని సమాజాభివృద్ధికి పాటు పడాలని పిలుపునిచ్చారు. శ్రీ సరస్వతి విద్యా మందిరం పాఠశాల అభివృద్ధికి పెమ్మక చెన్నకేశవరెడ్డి విరాళాన్ని అందిచ ంటం శుభపరిణామం అంటూ పాఠశాల కమిటీ అధ్యక్షులు సునీల్ కుమార్‌రెడ్డి, కార్యదర్శి పుల్లా చౌడయ్య, ప్రధానా చార్యులు ఓంకార్ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పెమ్మక చెన్నకేశవరెడ్డి.

పంట సస్యరక్షణ చర్యలు చేపట్టండి

శింగనమల, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మాండూస్ తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున అధిక తేమ శాతంతో పంటలు దెబ్బతినే పరిస్థితి ఉన్నందున రైతులు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ వర్షాల వల్ల కంది, పప్పుశనగ పొలాల్లో తేమశాతం కారణంగా మొక్కలకు మొదలు కుళ్లు తెగు లు, వేరుకుళ్లు ఆశించి నష్టం కలిగించే అవకాశం ఉందని,మొగ్గ, పూత కాయ లు ఎక్కువరా లిపోతుంటే.. ప్లానోపిక్స్‌ను ఎకరానికి 50 మి.లీలను 225 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపార. మొదలు కుళ్లు ఆశిం చిన మొక్కలను తీసివేసి కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఎకరానికి 600 గ్రాములు లేదా , కార్బండిజం 400 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి మొక్కల పాదు లలో భాగా తడిచే టట్లు పిచికారిచేయాలన్నారు. ఆకుమచ్చ తెగుళ్ల నివారణకు కార్బండిజం 200 గ్రాములు లేదా ప్రోపికొనజాల్ 200 గ్రాములు లేదా ఎక్సా కొనజల్ 400 గ్రాములు 200 లీటర్లతో కలిపి పిచికారి చేయాలన్నారు. అధిక వర్షాల వల్ల పంట నష్ట నివారణ చర్యలను రైతులు చేపట్టి పంటలను సంరక్షించుకోవాలని ఆమె కోరారు. మాండూస్ తుఫాను వల్ల ఏవైనాపంటలు దెబ్బతిని నష్టపోయిన రైతు సంబంధిత రైతు భరోసా కేంద్ర సిబ్బందికి వెంటనే తెలియజేయాలన్నారు.

ఏ.ఓ చిన్నమ్మ

సైన్స్‌ఫేయిర్ జిల్లా స్థాయికి శింగనమల విద్యార్థులు ఎంపిక - హెచ్‌ఎం సుజాతమ్మ

విజ్ఞాన పరిశోధనలను పరిశీలిస

బిసిలను అవమానించడం దళితులను ఏడిపించడమేనా వైసీపీ విధానం కాలవ సూటి ప్రశ్న

అనంతపురం అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

బిసిలను అవమానించడం, దళితులను ఏడిపించడం ద్వారా వైసీపీ నాయకత్వం తన అగ్రవర్ణ దురహంకారాన్ని చాటుతోందని మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆరోపించారు. మంగళ వారం ఆయన అనంతపురం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాటాడారు. కళ్యాణదుర్గంలో చుట్టూ బిసి ప్రజా ప్రతినిధులను నిల్చోబెట్టి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రం కుర్చీలో కూర్చుంటే, వైసీపీ ప్రభుత్వంలో బిసిలకు పెద్ద పీట అంటూ సాక్షి పత్రికలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక్కరే కుర్చీలో కూర్చోవడం మంత్రి ఉషాశ్రీచరణ్‌తోపాటు ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ గిరిజమ్మ తదితర బిసి ప్రజా ప్రతినిధులు నిలబెట్టి రెడ్డి దర్బార్ ప్రదర్శించడంపై ఆయన తీవ్రంగా మండి పడ్డారు. ఇప్పటికైనా బిసిలు, దళితులు మేల్కొని, వైసీపీ అగ్రవర్ణ దురహంకారానికి సమాధి కట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాజకీయాలకు అతీతంగా బిసిలు, దళితులు ఏకమై వైసీపీకి గట్టిగా బుద్ధి చెప్పాలని కాలవ విజ్ఞప్తి చేశారు.

కాలవ శ్రీనివాసులు

మండల స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం

ఆత్మకూరు డిసెంబర్ 13 ప్రభాతవార్త

ఆత్మకూరు మండలంలోని సర్పంచులకు, ఎంపిటిసి సభ్యులకు, మండల స్థాయి అధికారులకు, గ్రామ పంచాయితీ కార్యదర్శులకు మొదటిరోజు మంగళవారం శిక్షణా కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యలయంలో యంపిడిఓ కొండన్న అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వ హిం చారు. ఈ శిక్షణా కార్యక్రమాని న్ జడ్‌పి సిఈఓ భాస్కర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లా డుతూ గ్రామ స్థాయిలో ప్రణాళికల ఆవశ్యకత, ప్రజాప్ర ణాళిక ఉద్యమం, 2022 యొక్క లక్ష్యాలు, వివిధ ఉద్యోగుల పాత్ర, జి,పి,డి,పి ప్రణాళిక తయారీ, దశల వారీగా సమాచార సేకరణ, ప్రత్యేక గ్రామసభ ఏర్పా టు, తుదిప్రణాళిక ఆమోదం, గ్రామ పేదరికం తగ్గింపు ప్రణాళిక, సుస్థిర అభి వృద్ధి లక్ష్యాలు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వంటి అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. వైకాపా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేప్పటుతున్నారని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం నాడు-నేడు, పేద ప్రజల ఆరోగ్య సేవలు కోసం ఎంతో ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వం గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరుచేస్తున్నారు. ఆ నిధులను ఏఏ శాఖలకు నిధుల అవసరమో గుర్తించటకు ప్రణాళికలు తయారు చేయుటకు ఈ కార్యక్రమం ఏర్పాటుచేశామన్నారు. యంపిపి హేమలత మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రజాప్రతినిదులు, అదికారులు సమానంగా ముందుకు సాగాలని ప్రతి ఒక్కరు భాగస్వామ్యం తప్పనిసరి అని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి సత్యబాబు, వైఎస్ యంపిపి నీలిమ, మండల స్థాయి అధి కారులు, ఎంపిటిలు, సర్పంచులు, పంచాయితీ కార్య దర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రణాళిక కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్‌పి సిఈఓ భాస్కరరెడ్డి

వైకాపా కార్యకర్త గణపతి హఠాన్మరణం

- నివాళి అర్పించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్పీచైర్మెన్ బోయ గిరిజమ్మ

ఆత్మకూరు,

డిసెంబర్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని సింగంపల్లి గ్రామానికి మాజీ సర్పంచ్ వెంకటమ్మ భర్త వైకాపా నాయకుడు గణపతి హఠాన్మరణం చెందాడు. ఈ విషయం తెలు సుకున్న రాప్తాడు నియోజక వర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్,పి చైర్మెన్ బోయ గిరిజమ్మ గణపతి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అధైర్యపడవద్దని, పార్టీ అండగా ఉంటుందని కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో మండల వైకాపా కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గణపతికి నివాళులర్పిస్తున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,బోయ గిరిజమ్మ

నేటి సమాజానికి సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం - ఎంపిపి,జడ్పిటిసి

బుక్కరాయసముద్రం, డిశంబర్ 13 ప్రభాతవార్త

పోటీ ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం చిన్నతనం నుంచినే వైజ్ఞానికం పై అవగాహన కలిగి ఉండాలని ఎంపిపి సునీత, జడ్పీటీసి నీలం భాస్కర్ అన్నారు. మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని శిద్దరాంపురం, వెంకటాపురం, రోటరీపురం, బుక్కరాయ సముద్రం, ఎపి రెసిడెన్స్‌సీ బికెసముద్రం, బాలయోగి గురుకుల పాఠశాల కొర్రపాడు, పాఠశాల విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపిపి సునీ త, జడ్పి టీసీ నీలం భాస్కర్ మాట్లడుతు విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి వైజ్ఞానిక సదస్సు ఎంతో అవసరం. యావత్తు ప్రపంచ మంత సైన్స్‌పై ఆదాపడింది. పోటీ తత్వంలో విద్యార్థులు కష్టపడి చదవా లన్నారు. రాష్ట్ర ముఖ్యమ ంత్రి విద్యకు ప్రథమ స్థానం కల్పించారు. నాడు-నేడు పథకం కింద పాఠశాలలను ఎంతో అభివృద్ధిచేశారు. విద్యార్థులకోసం అనేక పథకాలు ప్రవేశపె ట్టారు. విద్యార్థులు చేయాలిందంత చదవడమే చేయాలి. అనంతరం వైజ్ఞానికి ప్రదర్శనలో గెలుపొందిన వారికి బహుమతు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసిపి నాయకులు బుల్లే నారాయణస్వామి, వైస్‌ఎంపిపి-2 లక్ష్మినారాయణ, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసురెడ్డి, ప్రదానోపాధ్యాయులు సుమంగళి, వసుందర, ఉపాధ్యాయులు దివాకర్, గోపాల్‌రెడ్డి తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులతో ప్రజా ప్రతినిధలు

అండర్-12 మిక్స్డ్ జెండర్ క్రికెట్ టోర్నమెంట్‌లో పునితీశ్వర్‌రాజు, ఎస్.రోహితీశ్వర్‌రాజు

అనంతపురం న్యూటౌన్,

డిసెంబర్ 13 ప్రభాతవార్త

.స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్లు ఎం.పి. నివాసులు, సి.కరుణాకర్‌బాబు, ప్రిన్సి పాల్ జి.లా వాణ్య రామ్ ఆధ్వర్యంలో ఎల్‌కెజి నుంచి చదువుతున్న ఎస్.పునితీశ్వర్ రాజు, ఎస్. రోహితీశ్వర్‌రాజు అండర్-12 మిక్స్డ్ జెండర్ క్రికెట్‌టోర్నమెంట్‌లో పాల్గొన్నా రు. దీనిని ఆర్‌డిటి వారు ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. ఇందులో ఆర్‌డిటి, కదిరి జట్లు పాలొన్నాయి. అనంతపురం పిటిసి జట్టు 3వ స్థానంలో నిలిచింది. పిటిసి జట్టు కెప్టెన్ ఎస్.పునితీశ్వర్‌రాజు 5 వికెట్లు, కదిరి టీమ్‌పై హ్యాట్రిక్ వికెట్లు, బ్యాటింగ్ విభాగం లోనూ దాదాపు 96 విలువైన రన్స్ సాధించి నందుకు గాను ఆల్ రౌండర్ విభాగంలో కప్ బహుక రించడమైనది. బెస్ట్ బౌలర్ విభాగంలో ఎస్.రోహితీశ్వర్‌రాజు కప్ కైవసం చేసుకు న్నారు. ఇది వరుసగా రెండవసారి. సాయి విజ్ఞాన్ యాజమాన్యం క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం మరువలేనిది అని అనంతపురం పిటిసి జట్టు కోచ్ టివి. చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఈ పిల్లల యొక్క తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు వీరిని అభినందించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఆల్‌రౌండర్, బెస్ట్ బౌలర్ విభాగాల్లో కప్‌లు కైవసం చేసుకున్న విద్యార్థులు

జర్నలిస్టుల సంక్షేమానికి కేయూడబ్ల్యూజే కట్టుబడి ఉంటుంది

- పాత్రికేయుల 'విశేష సామాన్యసభ'లో ప్రధాన కార్యదర్శి జేసీ లోకేష్

బళ్లారి, డిశంబర్13, ప్రభాతవార్త ; కర్ణాటక వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్రంలో పనిచేసే పాత్రికే యులందరి సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని, ప్రభుత్వం నుంచి ఉచిత బస్ పాసులు, అక్రిడేషన్‌లు, ప్రభుత్వ నివేషణ స్థలాలు, హెల్త్‌కార్డులు తదితర ప్రభుత్వ సౌలభ్యాలను మంజూరు చేసేందుకు శ్రమిస్తుందని రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి జేసీ లోకేష్ తెలిపారు.

బళ్లారిలో జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం విశేష సామాన్య సభ మంగళవారంనాడు జరగగా సంఘం జిల్లా అధ్యక్షుడు యాళ్ళి వలీబాషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో మాట్లాడిన జేసీ లోకేష్, వర్కింగ్ జర్నలిస్టులు నిరంతరం వార్తా సేకరణలో ఉంటూ అనారోగ్యానికి గురైతే వారికి ప్రభుత్వం నుంచి అవసరమైన ఉచిత వైద్య చికిత్స, సదుపాయాలు తదితర సౌలభ్యాలు కల్పించేందుకు తమ రాష్ట్ర సంఘం ఎప్పుడూ కృషి చేస్తుందని, పాత్రికేయుల సమస్యలకు సంఘం స్పందిస్తుందని చెప్పారు. ఇప్పటికే ప్రమాదంలో మృతిచెందిన జర్నలిస్టులకు రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు పరిహారం తమ సంఘం తరపున మృతిచెందన జర్న లిస్టుల కుటుంబాలకు అందజేశామన్నారు. పాత్రికేయులకు గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించాలని జిల్లా సంఘాలకు సూచించినట్లు, ఈ నేపథ్యంలో ఆ యా జిల్లా సంఘాలకు చెందిన పదాధికారులు, సభ్యత్వం పొందిన జర్నలిస్టులందరికీ గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు యాళ్ళి వలీబాషా మాట్లాడుతూ నూతన సంఘం పదాధికారుల ఎన్నికలు జరిగి సంవత్సరం కావొస్తున్నదని, వివిధ కారణాల వల్ల సంఘం ఎన్నికల ఫలితాలు ప్రకటనకు ఆలస్యం జరిగి నందున, సంఘం కార్యకలాపాలు చేపట్టేందుకు కొంత జాప్యం జరిగిందని, పాత్రికేయులందరికీ తమ సంఘం నిరంతరం అందుబాటులో ఉంటుందని, వారి సమస్యలను పరిష్కరించేందుకు సంఘం ఎప్పుడూ తోడ్పాటు అందిస్తుందన్నారు. జిల్లాలో పనిచేసే జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు తమ సంఘం మున్ముందు కృషి చేస్తుందని చెప్పారు.

ప్రసంగిస్తున్న కర్ణాటక రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి జేసీ లోకేష్

నారాలోకేష్‌ను కలిసిన టిడిపి నేతలు

అనంతపురం అర్బన్,

డిసెంబర్ 13 ప్రభాతవార్త

.హైదరాబాద్‌లోని నారా చంద్రబాబునాయుడు స్వగృహంలో నారా లోకేష్ బాబుని అనంతపురం నియోజకవర్గ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్, రాష్ట్ర ఎస్‌టి సెల్ ఉపాధ్య క్షులు సాకే గంపన్న, జిల్లా అధికార ప్రతినిది సరిపూటి రమణ, సాకే ధనుంజయ, గంగనపల్లి రామాంజినేయులు, సాకే వెంకటరాముడు, తిమ్మరాజులు చౌదరి తదితరులు కలిసి పుష్పగుచ్చాలు అందించి అమరావతి చిహ్నం బుద్దుని విగ్రహం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌బాబు సాకే గంపన్న, సరిపూటి రమణలతో ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కార్యక్రమాలు చాలా బాగా చేస్తున్నారు. రాష్ట్రంలో రెండో స్తానంలో ఉన్నారు. ఇంకా మును ముందు బాగా చెయ్యాలి, ప్రభాకర్‌చౌదరి అడిగినట్లుచె ప్పండి అన్నారు. జిల్లాలో జరగబోయే పాదయాత్రలో మీరు జిల్లా అంతా నాతోకలిసి నడవాలని, నరకాసుర పాలన అంతమయ్యే రోజు ఆసన్నమైందని, చంద్రన్న పాలన వస్తుందని అన్నారు. అలాగే గంపన్న నారా లోకేష్‌తో మాట్లాడుతూ.. ఎరుకుల కులస్తులు అధికంగా అనంతపురం జిల్లాలో ఉన్నారు. మాకందరికీ రాజకీయ ప్రాధాన్తయ నారా చంద్రబాబు నాయుడు కల్పించారు. మీరు కూడా రాబోయే కాలంలో మా కులానికి అధిక ప్రాధా న్యత కల్పించాలని వినతి పత్రం అందించారు. తప్పకుండా కల్పిస్తానని హామీ ఇచ్చారు.

నారా లోకేష్‌బాబుతో టీడీపీనేతలు

అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీని సత్కరించిన టపాల్ గణేష్

అనంతపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

అనంతపూర్ అర్బన్ కోపరేటివ్ బ్యాంకు ఎన్నికల్లో ఘన విజయం సాధిం చిన జెఎల్ మురళీధర్ ప్యాన్‌లోని 12 మంది డైరెక్టర్లు గెలుపొందిన సందర్భంగా మంగళవారం ఉదయం బళ్లారిలోని టపాల్ గణేష్ తన నివా సానికి ఆహ్వా నించి అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్ వైస్ చైర్మన్ బోయ కృష్ణకుమార్‌ని ఘనంగా స్కరించారు. వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్ బలిజ సంఘం అనంత´పురం జిల్లా నాయకులు మార్కెట్ శ్రీధర్, రాయల్ సునీల్ పాల్గొన్నారు.

జెఎల్ మురళీని సత్కరిస్తు దృశ్యం

విద్య, వైద్యానికి సీఎం జగన్ అత్యధిక ప్రాధాన్యత

మొదటి పేజి తరువాయి.. ఎక్కడా లేని విధంగా వైద్య రంగం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అందులో భాగంగానే 3225 రోగాలకు ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకొచ్చి పేదలందరికీ కార్పోరేట్ వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని రోగాలకు సిఎంఆర్‌ఎఫ్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందిస్తూ పేదలకు ఆర్థిక భారం లేకుండా అండగా నిలుస్తున్నారన్నారు. అంతేకాకుండా వైద్యం ఎవరికీ భారం కాకూడదన్న సంకల్పంతో నాడునేడుకార్యక్రమం ద్వారా ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎంఆర్‌ఎఫ్ ద్వారా తమకు ఆర్థిక భరోసా అందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, సహకరించిన ఎమ్మెల్యే అనంతవెంకటరామిరెడ్డికి లబ్దిదారులు సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేయడం ఖాయం

మొదటి పేజి తరువాయి.. పల్లె మాట్లాడుతూ, ఏ గ్రామానికి వెళ్ళినా టిడిపి హయాంలో చేసిన సిసి రహదారులు, ఇతర అభివృద్ధి పనలు కనిపిస్తున్నాయన్నారు. మూడున్నర యేళ్ళుగా వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. సంక్షేమ పథకాల పేరుతో అభివృద్ధి మాటే మరిచారని, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని, నిరుద్యోగ సమస్య, రైతన్నల ఆకలిచావులు పెరిగాయన్నారు. సామాన్యుడు ఏమీ కొనలేని బ్రతకలేని పరిస్థితి ఏర్పడిందని, ఇదేమి ఖర్మ అనుకుం టున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కన్వీనర్‌రామాంజినేయులు, నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్తచలపతి, మహమ్మద్ రఫీ, సామకోటి ఆదినారాయణ, ఆంబులెన్స్ రమేష్, ఆవుల సుబ్రమణ్యం, కరణం సుబ్రమ ణేశ్వర రావు, షామీర్, రామకృష్ణ, ఆంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్, జిమ్నాస్టిక్, ఫినిషింగ్ అండర్ 14, 17 బాయ్స్ అండ్ గర్ల్స్ సెక్షన్లు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్‌లో భాగంగా మంగళవారం జరిగిన అశోక్ నగర్ ఇండోర్ స్టేడియంలో బాక్సింగ్, జిమ్నాస్టిక్, ఫినిషింగ్ అండర్ 14, 17 బాయ్స్ అండ్ గర్ల్స్ సెక్షన్లు జరగడం జరిగింది. అండర్ 17 బాయ్స్ బాక్సింగ్ మహేంద్ర, విఘ్నేశ్వర్, చరణ్, గిరిష్‌రెడ్డి సనప, సోహిత్, విష్ణుతేజ, మంజునాథ్, భాను ప్రసాద్, నందీష్‌గౌడ్, సబీర్, వలి, రుద్ర, నరేష్, అండర్ 17 గర్ల్స్ పూజ, యశ్విని, స్పందన, శ్రీజ, నిఖిత, వైష్ణవి, సిరి, అమ్ములు, నిహారిక అండర్ 14 బాయ్స్ శ్రీకృష్ణ, ప్రదీప్, గౌరి శంకర్, సురేష్‌నాయక్, నిశాంత్, బన్నీ, నూర్‌మహ్మద్, కేశవర్ధన్, రాకేష్, సిద్దార్థ ఫినిషజంగ్, అండర్ 14 గర్ల్స్ రక్షిత, కీర్తన, పావని, సమీరా, సుప్రియ, పూజా, ఉష, చేతన, సృజన, కావ్యశ్రీ, నందియా, నాగవర్షిత, అండర్14 బాయ్స్, వెంకటశివకుమార్; శ్రీవాస్తవ, నూర్ మహ్మద్, కె.ఎస్.వర్దన్, సుశాంత్‌కృష్ణ, నవనీత, హనీష్ నాయుడు, చిరంజీవిరెడ్డి, సింహా, విక్టర్‌బాబు, లోహిత్‌రెడ్డి, శ్రుత, శేషసాయి, చిన్నమయి, సాయి రామ్‌చరణ్, నిరంజన్, రోహిత్, దేవేంద్ర, కిరణ్, అభిలాష్, భానుప్రసాద్, చరణ్‌తేజ్, అండర్ 17 గర్ల్స్ భాను, బి.పుష్పలత, మానస, హారిక, దేవన, నవ్య, మేఘన, పావని, ధరణి, గీత, అండర్ 14 గర్ల్స్ జిమ్నాస్టిక్ మౌనిక, హారిక, దేవన, నవ , మేఘన, పావని, ధరణి, గీత, అండర్ 14 బాయ్స్ గణేష్ సాయి, చరణ్, అజయ్ కుమార్, జశ్వంత్, ప్రమోద్, ఆకాష్, తిమ్మరాజు, అండర్-17 బాయ్స్ జగదీష్, నవీన్‌కుమార్, ప్రకాష్ నాథ్, కుమార్, పవన్ కుమార్, సృజన్, ఆది మూర్తి, సాయితేజ, అండర్ -17 గర్ల్స్ జోష్ణ, సంధ్య, జాహ్నవి, సౌజ న్య, హజీర్నా బాద్, అనూష, ప్రియ, ఈ కార్యక్రమంకు అనంతపురం డిస్ట్రిక్ చీఫ్ కోచ్ రమణ, అనంతపురం డిస్ట్రిక్ స్కూల్ గేమ్స్ సెక్రెటరీ రవి, టోర్నమెంట్ డైరెక్టర్ ఎల్.నాగరాజు, ఇన్‌చార్జ్ నాగరాజు, పిఈటి పిడిలు బి.నాగరాజు ,చంద్ర, వదలకు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

ఎంపికైన విద్యార్థులు

టీచర్ల బదిలీల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదు

- డీవైఈవోలు, ఎంఈవోలకు ఆర్జేడి, ఇన్‌చార్జ్ డీఈవో ఆదేశం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

టీచర్ల బదిలీల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని ఆర్జేడీ, ఇన్‌చార్జ్ డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి డీవైఈవోలు, ఎంఈవోలను ఆదేశించారు. మంగళవారం నగరంలోని జిల్లా సైన్స్ సెంటర్‌లో టీచర్ల బదిలీలపైన ఉమ్మడి అనంతపురం జిల్లా డీవైఈవోలు, ఎంఈవోలు, ఎంఐఎస్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఒక రోజు వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ, ఇన్‌చార్జ్ డీఈవో మాట్లాడుతూ...విద్యార్థుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయ న్నారు. టీచర్లకు కూడా వివిధ రకాల శిక్షణ కూడా ఇస్తున్నామన్నారు. తాజాగా టీచర్ల బదిలీల షెడ్యూల్ వచ్చిందన్నారు. జీవో సర్వీస్, ఐదేళ్లు, ఎనిమిదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు బదిలీలకు అర్హులన్నారు. బదిలీలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తుని క్షుణంగా పరిశీలించాలన్నారు. మీ పరిధిలోని ప్రైమరీ, యుపి, హైస్కూల్స్‌కి యూడైస్ కరెక్ట్‌గా ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. మీ వద్ద స్కూల్స్ క్యాడెర్ స్టెంత్ ఉంచుకోవాలన్నారు. ఎల్‌పిటి, పిఈటి, ఫిజికల్ సైన్స్ టీచర్లు ఎక్కడ పనిచేస్తున్నారో వారి వివ రాలు ఖచ్చితంగా ఉండాలన్నారు. సాయంత్రంలోపు ఖాళీల వివరాలను పక్కాగా అందజేస్తే వాటిని తాము బుధవారం కమీషనర్ వద్దకు తీసుకెళ్తా మన్నారు. మెడికల్, స్పౌజ్ సర్టిఫికెట్లను కరెక్ట్‌గా ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. బదిలీల్లో ఏమైనా సందేహాలుంటే తమ దృష్టికి తీసుకురావాల న్నారు. డీవైఈవోలు, ఎంఈ వోలు అనంతపురం జిల్లా విద్యా శాఖ కార్యాలయం ఉద్యోగులతో సమన్వయం చేసుకోని బదిలీ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాల న్నా రు. ఈ కార్యక్రమంలో పెను కొండ డీవైఈవో రంగస్వామి, ధర్మవరం డీవైఈవో మీనాక్షి, అనంతపురం డీవైఈవో పద్మప్రి య, గుత్తి డీవైఈవో శంకర ప్రసాద్, అనంతపురం డీఈవో ఆఫీస్ ఏడి క్రిష్ణయ్య, శ్రీ సత్యసాయి జిల్లా డీఈవో ఆఫీస్ ఏడి నాగరాజు, సూపరిం టెండెంట్లు శ్రీనాథ్, ఆదినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్జేడీ, ఇన్‌చార్జ్ డీఈవో యం.వెంకట క్రిష్ణారెడ్డి

ఎస్కేయూ ఎన్ఎస్ఎస్, హెచ్‌డిఎఫ్‌సి సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

ఎస్కేయూ,

డిసెంబర్ 13 ప్రభాతవార్త

శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్, హెచ్‌డిఎఫ్‌సి, ఇండియన్‌రెడ్‌క్రాస్ అనంతపురం శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరంను నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృ ష్ణరెడ్డి, రెక్టార్ ఆచార్య ఎ.మల్లికార్జునరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచర్య డి.మురళీధర్‌రావు, హెచ్‌డిఎఫ్‌సి వైస్ ప్రెసిడెంట్ అరవింద్, రెడ్ క్రాస్ డాక్టర్ శంకర్‌గౌడ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్‌చాగంటి రామిరెడ్డి, డాక్టర్ సదాశివరెడ్డి, అర్చన, డాక్టర్ సత్యనారాయణ, ధనుంజయ, అనిత, హేమ ంత్, రమణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపకులపతి మాట్లా డుతూ.. దేశంలో ప్రతి రోజు చాలా మంది రక్తం లేక చనిపోవటం జరుగు తోందన్నారు. కావున విరివిగా రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రా ణాలను కాపా డవచ్చన్నారు. దాదాపు 120 యూనిట్ల రక్తదానం అందిం చినందుకు రెడ్ క్రాస్ వాళ్లు విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థిని, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలెంటీర్లు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న ఉపకులపతి, తదితరులు

ఎస్కేయూ అంతర్ కళాశాల చెస్ జట్టు ఎంపిక

ఎస్కేయూ,

డిసెంబర్ 13 ప్రభాతవార్త

ఎస్కేయూ అంతర్ కళాశాలల మహిళా చెస్ జట్టును ప్రకటిం చారు. ఈ జట్టు ఈ నెల 15న బెంగుళూరు రేవా యూనివర్సి టీలో జరిగే పోటీలలో పాల్గొనండి, ఎంపికైన విద్యార్థులను ఎస్కే యూ ఉపకులపతి రామకృష్ణారెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగా ధిపతి శ్రీనివాసన్ అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపకులపతి రామకృష్ణరెడ్డి

వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు

అనంతపురం క్రైం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో నిత్యంరద్దీగా ఉండే ఆర్టిసి బస్టాండ్ కూడలి, చంద్ర ఆసుపత్రి కూడలి వద్ద వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా త్రీ టౌన్ ఎస్సై వలీ బాషా ఆధ్వర్యంలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. రోడ్డుపై పెట్టుకున్న తోపుడు బండ్లను వెనక్కి పంపి వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా కృషి చేశారు. ప్రజల అసౌకర్యానికి, ట్రాఫిక్ సమస్యలకు కారణమైతే చట్టపరమైన చర్యలు తప్పవని తోపుడు బండ్ల వ్యాపారులకు సూచించారు.

తోపుడు బండ్ల వ్యాపారులను పక్కకు జరిపిస్తున్న ఎస్సై

డీఎడ్ పరీక్షల కేంద్రం పరిశీలన

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త

.డీఎడ్ నాల్గో సెమిస్టర్ పరీక్షల్లో భాగంగా మంగళవారం అనంతపురం పట్టణంలో కస్తూరి బా మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షలను ఆర్జేడీ, అనంతపుర